

2లో

## కారు ప్రమాదంలో మోక్షగుండం హెచ్ ఈ ఓ మృతి


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై: 30 బుధవారం సంపుటి: 29 సంచిక: 174


# ప్రభుత్వ భూమి హాంఫట్

- అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న అధికారులు
- బాధితుల గోడు పట్టించుకునే నాధుడే లేడా ?
- కంచె తొలగింపు కనిపించదే?
- కలెక్టరమ్మ చెప్పినా న్యాయం జరగని వైనం
- అక్రమార్కులకు పెద్ద వరం... పెద్ద నాగులవరం





(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్ళ మీద నడుస్తుంది... అనే సామెత మార్కాపురం మండలంలో నిక్కచ్చిగా, కొట్టు వచ్చినట్లు కనిపిస్తుంది. రెవెన్యూ అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడడంతో, భూ ఆక్రమణదారులు చెలరేగిపోతున్న వైనం మండలంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అధికారుల అండదండలు,అధికార పార్టీ నాయకుల ఆశీస్సులతో భూ ఆక్రమణదారులు సెంచరీలు కొట్టే దిశగా సాగిపోతున్న వైనాలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని మించి, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అక్రమార్కులు యథేచ్ఛగా, అడ్డు అదుపు లేకుండా స్వైర విహారం చేస్తున్నారంటే నమ్మి తీరాల్సిందే. తనకున్న సొంత భూమిని పైకి చూపిస్తూ, పక్కనే ఉండే అమాయక జనాల భూములను, ప్రభుత్వ అసైన్డ్ భూములను, కొండ పోరంబోకులను, వాగు పోరంబోకులను తన వాటా కింద చూపిస్తూ.., రియల్ ఎస్టేట్ దందా చేస్తున్న భూ ఆక్రమణదారుల రియల్ దందా ఇది. ఇంతకీ ఈ రియల్ దందా చేస్తున్న అక్రమార్కుడు ఎవరు?

### ఆయనకు అండదండగా ఉన్న అధికారులు ఎవరు?

మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం గ్రామం... నిజానికి ఇది ఒక పల్లెటూరు. మార్కాపురం నుండి కూతవేటు దూరంలో ఉంటుంది.మార్కాపురానికి, ఈ ఊరికి మధ్యలో గుండ్లకమ్మ ప్రవహిస్తుంటుంది. మార్కాపురం పట్టణ వాసులు దాదాపు గుండ్లకమ్మ వరకు ప్లాట్లు వేయడము, ఇల్లు కట్టడం చేస్తుండడంతో నాగులవరం వైపు కూడా ఇండ్ల స్థలాలకు క్రేజ్ పెరిగింది. ఇదే అదునుగా నాగులవరం సమీపంలో ఉండే పొలాలు ఇండ్ల ప్లాట్లుగా మారిపోతున్నాయి. తన సొంత 2లో

## బాబు కూటమి ప్రభుత్వంలో అంతా మోసమే..!!



– మాజీ ఎమ్మెల్యే కేపీ.నాగార్జునరెడ్డి

అగ్ని న్యూస్,కంభం(జులై 29): మహిళలకు సంక్షేమ పథకాలు అందించాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అని చెప్పే దుర్భర స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేపీ.నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కంభంలో ఏర్పాటుచేసి బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవని 13 నెలల కూటమి పాలనలో ప్రజలకు జరిగిన మంచి ఏమీ లేదని, అంతా మోసమేనన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలు 2లో

### కల్లబొల్లి మాటలే తప్ప

## అభివృద్ధి జరిగిందెక్కడ



– బాబు షూరిటీ మోసం గ్యారెంటి కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

అగ్ని న్యూస్,దొనకొండ (జూలై 29): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పటమే తప్ప సరైన అభివృద్ధి జరిగిందేమీ లేదని జిల్లావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం దొనకొండ లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసపూరిత మాటలేనని, తల్లికి వందనం 15,000 అని చెప్పి 13 వేయడం జరిగిందని, పవన్ కళ్యాణ్ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని అది నిజంగా తాను ఇప్పుడు ఇన్చార్జి ముఖ్యమంత్రిగా సేవలందిస్తున్నాడు కదా ఇప్పుడు వారిని వెతకాలని, మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు అని ఇప్పుడు కేవలం జిల్లాల వరకే పరిమితం అనే మాట తప్పారని, జగన్ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా కులాలకతీతంగ, మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ఇవాళ ఆ పరిస్థితి రాష్ట్రంలో లేదని, రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు వెలిసాయని, రేషన్ మాఫియా దర్జాగా జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు బొరిగర్ల ఉషా మురళి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి రమణ, సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో మోక్షగుండం హెచ్ ఈ ఓ మృతి

మొదటి పేజీ తరువాయి ...

అగ్నిన్యూస్,బేస్తవారిపేట(జులై29): అమరావతి అనంతపురం నేషనల్ హైవే పై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మోక్షగుండంపిహెచ్సి లో హెచ్ ఈ ఓ గా పనిచేస్తున్న సగునాల నాగేశ్వరరావు(56) కారు ప్రమాదానికి మృతి చెందడం జరిగింది. ఈ మృతిపై బేస్తవారి పేట ఎస్ఐ రవీంద్ర రెడ్డి విచారణ చేపట్టారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన ఆ క్రేన్




అగ్నిన్యూస్,కంభం(జులై29): కంభం మండలంలోని అనంతపురం- అమరావతి జాతీయ రహదారి పై కందులాపురం సెంటర్ లో గల స్థానిక ఫ్లైఓవర్ దగ్గర యంహెచ్ 43 1256 అనే ఒక క్రేన్ దాదాపు రెండు సంవత్సరాల నుంచి నిలిపి వేశారు.అది ఎవరిదా అంటూ ఆ ప్రాంతమంతా చర్చించుకుంటున్నారు.ఆ క్రేన్ సర్వీస్‌రోడ్డుకు అడ్డంగా నిలపడం తో గతంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయిఅయితే ఆ క్రేన్ ఎవరిది అంటూ అది ప్రభుత్వమునకు సంభందించినదా లేక ప్రైవేట్ వ్యక్తులకు సంబందించిందా అంటూ చర్చలు చేసుకుంటున్నారు. ఒక వేళ అది రోడ్లు, భవనాల శాఖ కు సంభందించినది అయితే ఎందుకు ఆర్ అండ్ బీ కార్యాలయ ఆవరణలో లేదని ప్రజా సంఘ నాయకులు తెలుపు తున్నారు.ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అధి కారులతీరు పై దుమ్మెత్తి పోస్తున్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ప్రభుత్వ భూమి హాంఫట్

మొదటి పేజీ తరువాయి ...

పొలంలో ఇండ్ల ప్లాటు వేసి విక్రయించుకుంటే ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదు. అయితే కొందరు ప్రభుత్వ భూమిని తన ఖాతాలో వేసుకోవడం, తన భూమి పక్కనే ఉండే అమాయక జనాల భూములను కూడా కబ్జా చేయడంతో అలజడి రేగుతోంది. ఈ గ్రామంలో ఒక వ్యక్తికి ఆరు ఎకరాల 36 సెంట్లు రిజిస్టర్ భూమి ఉంది. సదరు యజమాని తన భూమికి దక్షిణాన ఉన్న అసైన్డ్ భూమిని కబ్జా చేయడంతో పాటు ఉత్తరాన ఉన్న వాగు పోరంబోకును కూడా తన ఖాతాలో కలిపేసుకున్నాడు. ఇదంతా ఒక ఎత్తు అయితే పశ్చిమ దిక్కున ఉన్న మంగమ్మ అనే మహిళకు చెందిన ఒక ఎకరం 27.5 సెంట్లు భూమిని కూడా తన జమానాలో వేసుకొని చుట్టూ వాల్ బ్రిక్ ఏర్పాటు చేసి ప్లాట్లు గా విక్రయించడం ప్రారంభించాడు. అప్పటి వరకు మంగమ్మకు కూడా తెలియదు తన భూమిని కబ్జా చేస్తున్నాడు అనే విషయం.ఆ తర్వాత సదరు మహిళ తన పిల్లలతో కలిసి అక్కడికి వెళ్లి, నా భూమిని మీరు కబ్జా చేస్తున్నారేంటంటూ ఆవేదన వ్యక్తం చేసి హడావుడి చేసినా సదరు అక్రమార్కుడు ఏ మాత్రం పట్టించుకోలేదు. విషయం ఒక ప్రధాన దినపత్రికలో వచ్చాక అధికారులు కాస్తా హడావుడి చేసి వాల్ బ్రిక్కులు కొంతమేర తొలగించారు. ఒకటి రెండు రోజులు తర్వాత దర్జాగా, పటిష్టంగా ఎవరు తొలగించకుండా ఇనుప కంచ వేసేశాడు సదరు అక్రమార్కుడు. ఇక ఆ మహిళ గోడు అరణ్య రోదనైంది. నా భూమి నాకు ఇవ్వమంటే ఇవ్వడు. దిక్కున్న చోట చెప్పుకో పో అంటాడు. ఎక్కువ మాట్లాడితే బెదిరించడం, వేధించడం ప్రారంభించాడు అని మహిళ వాపోతుంది. ఇక్కడ జరిగిన అన్యాయాన్ని సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు చెప్పినా, ఇక్కడి అధికారులు ఏమాత్రం సహకరించడం లేదని సమాచారం. రెవెన్యూ అధికారులు ఉఫ్ అంటే ఎగిరి పోవాల్సిన సదరు అక్రమార్కుడు ఎంచక్కా కంచె బిగించి, మరీ దౌర్జన్యంగా ప్రభుత్వ భూములను, ప్రైవేటు భూములను కబ్జా చేస్తున్నాడంటే అతని వెనుక ఎవరున్నారు ? అనేది జనాన్ని వేధిస్తున్న ప్రశ్న. 153, 154,174,176 సర్వే నెంబర్ల లో ఉండాల్సిన మొత్తం భూమి ఎంత? స్వంత భూమి ఎంత? ఆక్రమించింది ఎంత? దాంట్లో ప్రభుత్వ భూమి ఎంత? మహిళ భూమి ఎంత? రేపటి సంచికలో..

## బాబు కూటమి ప్రభుత్వంలో అంతా మోసమే..!!

మొదటి పేజీ తరువాయి ...

ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో రచ్చబండ కార్యక్ర మాలు నిర్వహించుకోవడం ద్వారా వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని,మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకునేందుకు మనం మందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, కంభం మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, వైసీపీ స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి, నాయకులు రసూల్, మహబూబ్ పీరా, ఖాసింబి, జరీనా, పెద్దకోటేశ్వరరావు, సబ్బసాని సాంబశివారెడ్డి, సయ్యద్ సలీం, సయ్యద్ ఖాసిం, శివారెడ్డి, సూర్యప్రకాష్, సుందరరావు, ఇబ్రహీం, గురుమూర్తి, జాకీర్, ఆనంద్, రఫీ, హుస్సేన్ భాష, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వం

అర్ధవీడు: ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని కాకర్ల గ్రామంలో సోమవారం అర్ధవీడు మండల కన్వీనర్ ఏరువ రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన.. బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ.. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు మహిళకు స్త్రీనిధి ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దాన్ని తుంగలో తొక్కిందన్నారు. కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులుపెడుతున్నారని ఎవరూ భయపడాల్సిన పనిలేదని పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్రావు వైసీపీ స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి, వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ రవి కుమార్ యాదవ్, నాయకులు రమేష్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఆర్టీఐ విభాగం అధ్యక్షులు, బోగోలు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, తెల్లకృష్ణారెడ్డి, ఖాదర్ బాష, రబ్బాని, నారాయణరెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

### చంద్రబాబు మోసాలు ప్రజలకు వివరించాలి

బేస్తవారిపేట: ఏడాదిగా చంద్రబాబు ఎన్నికల్లోఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎలా మోసం చేశాడో ప్రతి పంచాయతీలో ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక వాల్మీకి నగర్ లోని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి గృహంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీపై వైఎస్సార్ సీపీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒకటి, రెండు సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చేందుకే రాష్ట్రాన్నే తాకట్టు పెట్టాలనే రీతిలో టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఆవుల శ్రీధర్ రెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల ఉపాధ్యక్షులు డీఖాజామియా, చిరంజీవి, వైసీపీ జిల్లా ఉపా అధ్యక్షులు వెన్నా భాస్కర్ రెడ్డి. ఎంపీటీసీ మల్లెల శేఖర్ రెడ్డి, టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీవీఎస్పీ శర్మ, దగ్గుబాటి రంగస్వామి, మిట్టా చంద్రశేఖరరెడ్డి, మాచర్ల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆంజనేయస్వామి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కే.పి



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై29): మండలంలోని బొడిచర్ల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామిని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్దాయన కె.పి కొండారెడ్డి దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో ముగియనున్న పంటల బీమా పథకం



వ్యవసాయ శాఖ అధికారిని బుజ్జి బాయ్

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై29): పంటల బీమా రెండు రోజుల్లో ముగియనున్నదని కావున గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర సోయింగ్ సర్టిఫికేట్ తీసుకొని ఇన్సూరెన్స్ కట్టవలెనని వ్యవసాయ శాఖ అధికారిని బుజ్జి బాయి తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్ద నాగులవరం, నికరంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు మన గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోవలెను అని తెలియజేశారు.ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్టపరిహారము,వేసినటువంటి పంటను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు.అదేవిధంగా కౌలుకు వేసుకునేటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవలెను. పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా పథకం కింద మీ పేరును నమోదు చేసుకోవాలని తెలియజేశారు . వరి 860, కంది 430, ఎండుమిరప 4500, మినుములు 205 ఎకరానికి ప్రీమియం మన సిఎస్సి సెంటర్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పీసీఐ ఇన్ ఆక్టివ్, లింకు కాని రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఎన్పీసీఐ లింకు చేయించు కోవాలని సూచించారు. అదే విధంగా ఈ పంట నమోదు ప్రక్రియలో మార్కాపురం ఏవో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద నాగులవరం వి ఏ ఏ ప్రభు, నికరంపల్లి వి ఏ ఏ రాజశేఖర్ రెడ్డి , అనిమల్ హస్బెండరీ డిపార్ట్మెంట్, ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## పాములపాడు, ఈగలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది

అగ్నిన్యూస్,పొదిలి(జులై29): మండలంలోని పాములపాడు, ఈగలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా అందరూ రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి 430,సజ్జ 156, వరి పంటకు 860, మిరప పంట 4500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.ఎల్ ఆర్ జి 52 అను కంది రకం పంట కాలం 160-170 రోజులు, అని తెలిపారు. ఎండు తెగులుని కొంతవరకు తట్టు కుంటుంది అని తెలిపారు. కంది పంట లో తీసుకోవాల్సిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు.అలాగే అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ నందు మీ ఖాతాకీ ఆధార్ అనుసంధానం జరగని రైతులు మీ దగ్గర లోని సచివాలయంలో గానీ లేదా మీ సేవా కేంద్రం నందు సంప్రదించి తప్పనిసరిగా అనుసందించు కోవాలని ఆయన రైతులని కోరడం జరిగింది.అదేవిధంగా అన్ని రైతు సేవా కేంద్రాల లో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ అర్హుల జాబితా అందు బాటులో ఉంచడం జరిగిందని ఆ జాబితా లో మీ యొక్క పేరు ఉందో లేదో కూడా చూడవచ్చునని తెలిపారు. ఇంకా వివరాలు తెలుసు కొనుటకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సలహాలు పొందగలరని ఆయన కోరారు.పశు సంవర్ధక శాఖ అధికారి డా.బ్రహ్మం మాట్లాడుతూ పశు భీమా గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉద్యానవన సహాయకురాలు మను కిరణ్, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మెట్ట పంటల సాగుతో అధిక దిగుబడులు



ఏడిఏ డి.బాలాజీ నాయక్

అగ్నిన్యూస్,తర్లుపాడు(జులై29):మెట్ట పంటలు సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో దిగుబడులను పొందడానికి వీలుగా ఉంటుందని ఏడిఏ డి.బాలాజీ నాయక్ తెలిపారు.మండలంలోని కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి బాలాజీ నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మెట్ట పంటలు ప్రధానంగా కందిని, అంతర పంటగా మినుమును సాగు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మెట్ట వరి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. బోర్లలో సరియైన నీరు లేనప్పుడు రైతులు మెట్ట వరి సాగు చేయాలని సూచించారు. మెట్ట వరి సాగులో సరియైన కలుపు మందులను వాడుకొనుట ద్వారా కలుపును నివారించుకోవచ్చు అని తెలియజేశారు. వరి పంటకు కంకి దశలో మాత్రమే ఎక్కువ నీరు అవసరం ఉంటుంది కాబట్టి అప్పటివరకు మెట్ట సాగు పద్ధతిలో వరిని పండించాలని తెలిపారు. కలుజువ్వలపాడు పశువైద్యాధికారి సౌజన్య మాట్లాడుతూ పశువులలో జీవాలలో వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా ప్రబలే ప్రమాదం ఉంది కాబట్టి పశువులలో గొంతువాపు, ముద్ద చర్మవ్యాధి జబ్బ, వాపు ఎక్కువగా వ్యాప్తి చెందడానికి అవకాశం ఉన్నందున టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు.లింగ నిర్ధారిత వీర్యం ఇప్పుడు అందుబాటులో ఉంది. ఒక వీర్య నాళిక ధర కేవలం 150 రూపాయలు మాత్రమే. దీనివలన 90 శాతం పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉంది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి పి జోష్న దేవి ఈ పంట నమోదు, పి యం ఎఫ్ బి వై పంటల బీమా, కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారీ మొదలగు వ్యవసాయ శాఖ పథకాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, వి హెచ్ ఏ సుస్మిత, కొండారెడ్డిపల్లి లక్ష్మక్క పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అంతర పంటలతో అధిక ఆదాయం




అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై29): రైతులు అంతర పంటల్ని సాగు చేసి అధికాదాయాన్ని పొందాలని మండల వ్యవసాధికారి నంద్యాల.లక్ష్మీ నారాయణ కోరారు.మంగళవారం ప్రగళ్లపాడు, సిద్ధినాయినిపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులతో మాట్లాడుతూ తమకున్న పొలంలో ఒకే పంట కాకుండా స్వల్ప కాల పరిమితి గల పంటలని ప్రధాన పంట మధ్యలో సాగు చేయటం వల్ల ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలిపారు. ధాన్యపు పంటల్లో పప్పు దినుసులని, ప్రత్తి లో కంది పంటని సాగు చేయటం వల్ల ఆదాయం రావటమే కాక భూసారం పెరుగుతుందన్నారు. ప్రగాళ్లపాడు లో కాశీ రావు కంది పొలం లో సాగు చేసిన కొర్ర పంటని రైతులతో కలిసి పరిశీలించారు.పొగాకు పంటను సాగు చేయవద్దని కోరారు.పంటల భీమా పథకం, అన్నదాత సుఖీభవ, పీఎంకిసాన్ పథకాల గురించి ఏఈఓ ఎం. సునీల్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ లు లాల రవి, శ్రీకాంత్ రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయాలి



## – జిల్లా ప్రధాన కార్యదర్శి జె వి నారాయణ

అగ్ని న్యూస్,గిద్దలూరు(జూలై 29): ఆగస్టు నెల 7 వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కార్యాచరణ సమావేశం మంగళవారం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు పర్యటన ఏర్పాట్ల పై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా హాజరు అయి ఈ కార్య క్రమం విజయ వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి అహల్య, షేక్ ఖాదర్ వలీ షఫీ,వీర చక్రం,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,ప్రవీణ్ గౌడ్,సంతోష్ కుమార్, పీరయ్య, శివపురం రవి కుమార్,రా చర్ల కాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సుంకేసులలో సుపరిపాలనలో తొలి అడుగు...




## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించిన గూడూరి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై29):మండలంలోని సుంకేసుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కోలాహలంగా తెలుగు తమ్ముళ్ల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.సంక్షేమ పథకాల తోపాటు అభివృద్ధిని ప్రజలకు వివరించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, సంక్షేమ పథకాలు అందాలన్నపది కాలల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉండాలని ప్రజలందరూ ఆశీస్సులు ఆయనకు అందించాలని గూడూరి ఎరిక్షన్ బాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, నెల్లూరు రూరల్ పరిశీలకులు గుమ్మ గంగరాజు, మండలం మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి , మాజి మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్ , టిడిపి మండల యువ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాస రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు ను పరిశీలించిన కలెక్టర్ అన్సారియ



అగ్ని న్యూస్,బేస్తవారిపేట (జూలై 29): అనంతపూర్ – అమరావతి జాతీయ రహదారి (544 డి) లో బేస్తవారిపేట పట్టణంలో జాతీయ రహదారి వెంట అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు ను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు వెంట ఉన్న షాపు ల యజమానులు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించి, 30 మీటర్లు గా ఉన్న రోడ్డు నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారని 25 మీటర్ల రోడ్డు తీసుకోవాలని చెప్పామని తెలిపారు.షాపుల యజమానుల అభిప్రాయాలు తీసుకోకుండా ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణం చేపట్టారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం పాత ఎఫ్ఎంబి ప్రకారం సర్వే చేసి మార్కింగ్ ఇవ్వాలని,ఆ మార్కింగ్ ప్రకారం షాపుల స్థలాలు ఎంతవరకు పోతున్నాయో తెలియజేయాలన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయడం వల్ల 400 ఇండ్ల యజమానులు రోడ్డున పడతారని సర్వీసు రోడ్డు నిలుపుదల చేసి బేస్తవారిపేట వెలుపల బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. బెస్తవారిపేటలో ఆర్టీసీ బస్టాండ్ లేక మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్. వెంకట త్రివినాగ్, మండల తహసిల్దార్ జితేంద్ర కుమార్, వీఆర్వోలు, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది,పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి



## - కలెక్టర్ తమీమ్ అన్సారియ

అగ్ని న్యూస్,కంభం (జూలై 29): కంభం మండలం కందులాపురం,కంభం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం పర్యటించి జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పలిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం వర్షాధార ప్రాంతమని,ఇలాంటి ప్రాంతం లో ,రైతులు పంటలు పండించి సస్యశ్యామలంగా ఉండాలంటే పారంపాండ్స్ ద్వారా వర్షం నీటిని నిలువ చేసుకొనడం, రైతులకు పంటలు పండించడానికి దోహదం చేస్తాయని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల కు చేతినిండా పని ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కుంటలు ఏర్పాటు చేసుకొని చేపల పెంపకం చేపట్టవచ్చుని, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని, అయితే మత్స్యశాఖ వారితో మమేకమై, సలహాలు సూచనలు పాటించి చేపల పెంపకం చేపట్టవచ్చుని అప్పుడే పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి జాతీయ ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.తొలుత మార్కాపురం సబ్ కలెక్టర్,కంభం మండలం తహసిల్దార్ కిరణ్,ఎంపీడీఓ వీర భద్రచారీ , ఎం పి పి తులసమ్మ,డిప్యూటీ ఎంపీడీఓ బి విజయ లక్ష్మి,ఏ పి ఓ జీవరత్నం,కంభం, కందు లాపురం సర్పంచ్ లు బోడెయ్య ,తిరుమలమ్మ (రజనీ) ప్రజా ప్రతినిధులు కలెక్టర్ కు స్వాగతం పలికారు.పర్యావరణ పరిరక్షణ లో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా మొక్కను నాటారు.కలెక్టర్ పర్యటనలో కంభం ఎస్ ఐ నరసింహ రావు భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ పథకం కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేది : 29 జులై 2025
పరీక్ష తేది : 13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A., B.Ed
Cell : 94407 07022




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# చెత్త శుభ్రపరిచే వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



అగ్ని న్యూస్,ఒంగోలు (జూలై 29 ): ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం చెత్తను శుభ్రపరిచే వాహనాలను వారు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)